ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 6 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 10

# బెల్టు షాపులతో ఇల్లు గుల్ల!

**పగలు, రాత్రి అనే తేడానే లేదు...**
**పెరిగిన మద్యం ధరలతో మరింత అతలాకుతలం...**
**రేవంత్ మాట నిజమయ్యేది ఎప్పుడో...?**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** నియమ నిబంధనలే లేని వ్యాపారం బెల్టు షాపుల వ్యాపారం. బెల్టు షాపు నిర్వాహకులకు ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వెదజల్లుతున్నది అనేది జగమెరిగిన సత్యం. బెల్ట్ షాపు నిర్వాహకులకు పగలు, రాత్రి అనే తేడానే లేదు.కేవలం మద్యానికి బానిసైన వారిని ఆసరాగా చేసుకుని ధనార్జనే ధ్యేయంగా షాపులను నిర్వహిస్తుంటారు. పట్టణ కేంద్రాలలో మరీ అధ్వానం. అర్ధరాత్రి రెండు మూడు గంటలకు వెళ్ళిన లేదా ఉదయం నాలుగు గంటలకు వెళ్ళిన మద్యం దొరుకుతుంది అనే దీమ ఉంది మద్యం బానిసలకు.ఇదే అదునుగా వ్యాపారం నిర్వహిస్తున్నారు బెల్ట్ షాపు నిర్వాహకులు.బెల్ట్ షాపులు ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పైగా అసలే వేసవి అందులో పెరిగిన మద్యం ధరలతో ఇంకా ఎన్ని కుటుంబాలు ఆర్థిక,మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటాయో అనే సందేహం కలుగుతుంది. వీటి బారినపడ్డ అనేక కుటుంబాలను అతలాకుతలం చేస్తున్న ఈ మద్యం షాపులను అరికట్టేది ఎప్పుడో అని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బెల్టు షాపులను ఎత్తివేస్తాము అని చెప్పిన రేవంత్ రెడ్డి మాట నిజమయ్యేది ఎప్పుడో అని బెల్ట్ షాపుల బాధిత కుటుంబాలు ఎన్నో వేచి చూస్తున్నాయి అనడంలో ఎలాంటి అనుమానం లేదు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బెల్ట్ షాపులను మూసివేయాలని అనేకమంది ప్రజలు కోరుకుంటున్నారు.



## మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు
# నీటి తొట్లు

**కాలనీ నీటి ఎద్దడి కష్టాలకు కళ్లెం వేస్తున్న పోశెట్టి**
**మూగజీవాలకు సైతం నీటి తొట్టె ఏర్పాటు**
**దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా సేవ**
**శభాష్ పోశెట్టి అంటున్న కాలనీవాసులు**

2

## కోర్టులలో శిక్షలు పడేవిధంగా
# ప్రతి ఒక్కరు పని చేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**నిందితులకు శిక్షలు విధించబ డినప్పుడు సమాజం మంచికై మార్పు సంభవిస్తుంది**
**ప్రతి ఒక్కరూ కోర్టు లో పెండిం గ్ ఉన్న నేరస్థుల సమన్స్ ను వారికి అందజేయాలి**
**ఉత్తమ ప్రతిభ కనబరిచిన  కో ర్టు డ్యూటీ అధికారులకు రివా ర్డులు**
**కోర్టులో దాఖలు చేసే ప్రతి ఒ క్క ఫైల్ ను క్షుణ్ణంగా చదివి పరిశీలించాలి**
**కోర్టు డ్యూటీ అధికారులు, లై సెన్ అధికారులతో సమీక్ష స మావేశం**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** కోర్టుల లో నేరస్తులకు సరైన సమయంలో సరైన శిక్ష పడే విధంగా ప్రతి ఒక్క కోర్టు డ్యూ టీ అధికారి పని చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శనివారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా వ్యాప్తంగా గల కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్ అధికారు లతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడు తూ, ఎఫ్ ఐ ఆర్ నమోదు అ యిన సందర్భం నుండి కేసు పూర్తి అయ్యేవరకు ప్రతి ఒక్క అంశాన్ని కోర్టు డ్యూటీ అధికా రులు పరిశీలించాలని జిల్లా ఎస్పీ సూచించారు. దీర్ఘ కాలి కంగా కోర్టుల లో పెండింగ్ ఉన్న నేరస్థుల సమస్యను అ న్నింటిని తీసుకొని వారికి అం దజేయాలని తెలిపారు, ఎవ రైనా నేరస్తులు కావాలని కోర్టు లను గైర్హాజరైతే వారిపై బేలబు ల్ వారెంట్లను మంజూరు చేసే విధంగా కృషి చేయాలని తెలి పారు. కోర్టులను పెండింగ్ లో ఉన్న అన్ని ఎంబిడబ్ల్యు వారెం ట్లను తీసుకొని వాటిని ఎగ్జి క్యూట్

# ఉపాధి పనులను వినియోగించుకోవాలి

**బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్**

బోథ్ మండలంలోని జీడిపల్లి  టివిటి గ్రామాలలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఎంపీడీవో ఎల్ రమేష్ పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను వినియోగించుకోవాలని, పనులకు హాజరయ్యే విధంగా చూడాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పనుల్లో చేపడుతున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## కోర్టులలో శిక్షలు పడేవిధంగా

# ప్రతి ఒక్కరు పని చేయాలి

మొదటి పేజీ తరువాయి...

చేయాలని తెలియజేశా రు. ప్రతి ఒక్క గ్రీవ్ కేసు నందు సమర్పించేటటువంటి షూరి టీ లను పరిశీలించాలని, వారికి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎలాంటి ఫేక్ షూరి టీలను సమర్పించకుండా చూ డాలన్నారు. కోర్టులలో ఉన్న ప్రతి ఒక్క కేసు లో నిందితుల కు శిక్షలు పడినప్పుడు సమా జం మంచి వైపు మార్పు సంభ విస్తుందని తెలియజేశారు. దా నికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కోర్టు డ్యూటీ అధికా రి ఒక చక్కటి క్యాలెండర్ డైరీ ని ఏర్పాటు చేసుకొని అందు లో వివరాలను పొందుపరచు కోవాలని సూచించారు. ఎలాం టి ఫైల్ అయినా పోలీస్ స్టేషన్ నుండి స్వీకరించినప్పుడు సం బంధిత పోలీసు అధికారి ద్వా రా ధ్రువీకరణ పత్రాన్ని ఇరువై పులా తీసుకునే విధంగా చూ సుకోవాలన్నారు. న్యాయవా దులతో వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధాలు ఉండకుండా చూ సుకోవాలన్నారు. ఉత్తమ ప్రతి భ కనబరిచిన కోర్టు డ్యూటీ అ ధికారులకు సరైన నగదు బ హు మతి ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించడం జ రుగుతుందని అన్నారు. కోర్టు ప్రాపర్టీలను సక్రమంగా భద్రపర చాలని,ఎలాంటి వస్తువునైనా పడగొట్టిన యెడల దాని ప్రభా వాన్ని స్వీకరించాలని సూచిం చారు. కోర్టులలో సాక్షుల వాం గ్మూలం నమోదు సందర్భంలో సరైన విధంగా వారికి అవగా హన కల్పించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో



డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిఐ పండే రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎస్సై బాకీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు గోపి, విజయ్,కోర్టు లైసెన్ అధికారులు, కోర్టు డ్యూ టీ అధికారులు సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు

# నీటి తొట్లు

**కాలనీ నీటి ఎద్దడి కష్టాలకు కళ్లెం వేస్తున్న పోశెట్టి**

**మూగజీవాలకు సైతం నీటి తొట్టె ఏర్పాటు**

**దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా సేవ**

**శభాష్ పోశెట్టి అంటున్న కాలనీవాసులు**

**బోథ్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రానికి చెందిన కళ్లెం పోశెట్టి అనే యువకుడు మూగజీవాల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా వేసవికాలంలో నీటి ఎద్దడి సమస్య కోసం తన ఇంటి బోరు నుండి నీటిని అందిస్తున్నారు. భగభగ మండే భానుడి తాపం. దీంతో మండే ఎండలు మూగజీవాలకు నీటి కష్టాలు తోడయ్యాయి. ఈ సందర్భంగా శనివారం మూగ జీవుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టిలను పోశెట్టి ఏర్పాటు చేసి వాటిలో నీరుపోసి పశు పక్షాదులకు నీరును అందిస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో ముందుకు సాగుతే ప్రజలకు సమస్యలు అనేవి దరి చేరవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కాలనీ కన్నీటి కష్టాలను అర్థం చేసుకొని అలాగే మూగజీవాలకు సైతం నీటిని అందిస్తూ సెచ్చేంధంగా సేవలో తరిస్తున్నారు. పోశెట్టి చేస్తున్న సేవకు కాలనీవాసులు శభాష్ అంటూ అభినందిస్తున్నారు.



# ఘనంగా సీతారాముల పల్లకి ఊరేగింపు

**పల్లకి సేవలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు**

**భక్తులు భక్తి శ్రద్ధలు భజనలతో ఉత్సాహంగా ఊరేగింపు**

**రామనామ స్మరణతో మారు మ్రోగిన గ్రామంలోని వీధులు**

**ఆధ్యాత్మికతకు మరో పేరు దన్నూరు**

**బోథ్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో శనివారం సీతారాముల పల్లకి సేవ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ముందుగా శబరిమాత ఆశ్రమం నుండి గ్రామ పురవీధులలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల విగ్రహాల పల్లకి సేవ ఆధ్యాంతం భక్తి భజనలతో కొనసాగింది. అనంతరం ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి పాల్గొని సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఆదివారం నిర్వహించే కళ్యాణ సందర్భంగా తనవంతుగా అన్నదానానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ క్రమంలోనే బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ సహకారంతో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్ నీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాళ్ల ఇంద్రారెడ్డి, మల్కన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# తహసిల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్**

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 5** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు నిర్వహించారు, దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు కృషిచేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల్ తహసిల్దార్ శ్యామ్ సుందర్,ఆయన మాట్లాడుతూ జనం కోసమే ఆయన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన మహానీయుడి జయంతి ప్రతి ఒక్కరూ పండగల చేసుకోవాలి మంచి పనులు చేసిన నాయకుడిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, నూర్ సింగ్, ఎం ఆర్ ఐ,జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్,స్రవంతి,నరేష్ కుమార్, మచందర్,వికాస్, గౌతమ్, నాగోరావు తదితరులు పాల్గొన్నారు,



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి

**దళితుల సామాజిక రాజకీయ వెలుగు రేఖ బాబు జగ్జీవన్ రామ్**

**తాడిత పీడిత దిన జనుల కోసం శ్రమించిన సంస్కరణలవాది**

**ఒకవైపు స్వాతంత్రం కోసం పోరాటం**

**మరొకవైపు సాంఘిక సంస్కరణల కోసం**

**దళితుల అభ్యున్నతికి ఎనలేని కృషి**

**ఓటమి లేని నేతకు ఘన నివాళులు అర్పించిన బోథ్ గడ్డ**

**సమ సమాజ సామాజిక మేధావులు**

**బోథ్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం బాబు డాక్టర్ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమ సమాజ సామాజిక మేధావులు మాట్లాడుతూ ఉత్తమ పార్లమెంటేరియన్ గా, ప్రభుత్వంలో వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా 45 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రాజకీయాలలో ఓటమెరుగని నేత, దళిత సామాజిక వర్గానికి దశాదిశా నిర్దేశనం చేసి సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో సుస్థిర స్థానం సంపాదించి పెట్టిన దివంగత నేత శ్రీ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. భారత స్వతంత్ర ఉద్యమం తో పాటు, పాటుగా సమాజ సంస్కరణల కోసం పాటుపడిన గొప్ప నేత అని కొనియాడారు. దేశ స్వాతంత్రం తరం కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ హరిత విప్లవానికి నాంది పలికిన నాయకునిగా, ఉప ప్రధానిగా, ప్రతిపక్ష నేతగా అనేక నూతన సంస్కరణలకు ఆజ్యం పోసిన వ్యక్తి, రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను పొగిడారు. కుల వివక్ష, అంటరానితనం, విద్యాలయాలలో ప్రభుత్వ కార్యాలయాలలో మూడు కుండల వ్యవస్థను బద్దలు కొట్టించి సమానత్వాన్ని చాటిన సమతా మూర్తిగా ఆయన ఆశయాలను ప్రభుత్వాలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, తహసిల్దార్ సుభాష్ చందర్, నాయకులు పసుల చంటి,కుడాల స్వామి, ఎల్క రాజు, లక్ష్మణ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు, మహమ్మద్ అబ్రార్, షేక్ షేక్ అబూద్, పలువురు దళిత సంఘాల నాయకులు, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 327వసారి అన్నదాన కార్యక్రమం

**గుల్లపల్లి స్వప్న 5వ వర్ధంతి సందర్భంగా అన్నదానం**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 327 వ సారి శనివారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 327 వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. గుల్లపల్లి స్వప్న 5 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భర్త గుల్లపల్లి సదానందం, కుమారులు గుల్లపల్లి అక్షిత్ చంద్ర, విశ్వక్ తేజ గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కట్ట కిషన్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### దళిత సమాజాభివృద్ధికోసం ఆయన చేసిన సేవలు గొప్పవి

### తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హ క్కుల కోసం నిరంతరం పోరా టం చేసి స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్త గా తన పరిపాలనా దక్షత తో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మన భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు యావత్ భారత జాతి ఎన్న డూ మరిచి పోదని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శ నివారం ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని ఆయన విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జయంతి కార్య క్రమంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మా ట్లాడుతూ బాబు జగ్జీవన్ రా మ్ మహోన్నత వ్యక్తిత్వం కలి గినవారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కో సం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు, గొప్ప స్వా తంత్ర్య సమర యోధుడని గుర్తుచేశారు. పరిపాలన నిపు ణుడు అయిన ఆయన, జాతీ య నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా ప నిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని తెలంగా ణలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతూ ప్రజా సం క్షేమానికి బాటలు వేస్తోందన్నా రు. ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు చంద్రశేఖ ర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధా న కార్యదర్శి నాగరాజు, పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సినియర్ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ ఎన్ఎస్‌యు నాయకులు నరసింహ చారి, మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి, ఫే రోజ్, అలీం, వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.



## నూతన డిఈవోను కలిసి సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డిని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి శని వారం స్వయంగా కలసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతా ల్లో విద్యా ప్రమాణాలు, ప్రభు త్వ పాఠశాలల అభివృద్ధిపై ప్ర త్యేక దృష్టి పెట్టాలన్న అంశాన్ని శ్రీకాంత్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల మౌలి క వసతులపై మరింత శ్రద్ధ చూ పించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మావల మండల అధ్య క్షులు చంద్రశేఖర్, యూత్ కాం గ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నా గరాజు, పట్టణ యూత్ ఉపా ధ్యక్షుడు రంజిత్, కాంగ్రెస్ సిని యర్ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డి, అలీం, తదితరులు పాల్గొన్నా రు.



## అందరికీ ఆదర్శం బాబు జగ్‌జీవన్ రామ్

### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండ ఎప్రిల్ 5,( ప్రజా జ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం డా. బాబు జగ్ జీవ న్ రామ్ జయంతి సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వా తంత్ర్యం కోసం, సామాజిక స మానత్వం కోసం పోరాడిన ఆ దర్శ నేత, కుల రహిత సమా జం కోసం తన జీవితాంతం కృ షి చేసిన బడుగు బలహీన వ ర్గాల నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పా ర్టీ మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఎంపీపీలు రాథోడ్ సజన్, మా జీ వైస్ ఎంపిపి మహేందర్ రె డ్డి, నెరడిగొండ వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప స ర్పంచ్ దేవేందర్ రెడ్డి, నాయకు లు పండరీ, రుక్మన్ సింగ్, గు లాబ్, ప్రతాప్, రమేష్, సవా య్, లింబాజి, కమలాకర్, శేఖ ర్ తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప ప్రజాస్వామిక వాది బాబు జగ్జీవన్ రాం

**నార్నూర్ ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి )** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం గొప్ప ప్రజాస్వామిక వాది అని అన్న భవు సాటే జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉద్దవ్ లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన 118వ జయంతి వేడుకలను జరుపకున్నారు. అయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర సమర యోధుడిగా, దాదాపు 40 సంవత్సరాలు మంత్రిగా దేశానికి అనేక సేవలు అందించారని అన్నారు. దేశం గర్వించదగ్గ నేతల్లో బాబు జగ్జీవన్ రాం ఒకరని అన్నారు. కార్యక్రమంలో %జూఖంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, %వీూా% సాయి ప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, దళిత రత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, ,డైరెక్టర్ దుర్గే కాంతారావు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్రల మహేందర్,పంచాయతీ కార్యదర్శి మోతిరాం,దిగంబర్ గైక్వాడ్, రాము జీవాలే, ప్రకాష్ చవాన్,శెట్టి ప్రకాష్, పోతవలే సాయి, జీవాలే సూర్యకాంత్, సూర్యవంశీ దినేష్, కౌసర్, జిల్లాపల్లి బాపూరావ్ తదితరులు పాల్గొన్నారు.



## యువకులు క్రీడల్లో రాణించాలి

### క్రికెట్ ఆడి యువకులను ఉ త్సాహపరిచి

### వడూర్ క్రికెట్ ప్రీమియం లీగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

### బో థ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగోండ, ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** నెరడిగొండ మండలంలోని వ డూర్ గ్రామంలో యువకులు నిర్వహించిన వడూర్ క్రికెట్ ప్రీ మియం లీగ్ ప్రారంభోత్సవాని కి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాధవ్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా యువకు లు, క్రీడాకారులు ఘన స్వాగ తం పలికారు. ఈ ప్రారంభోత్స వానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి యువకులు శాలువాతో సన్మా నించారు. అనంతరం ఎమ్మెల్యే వారికి జెర్సీలను అందజేశారు. జెర్సీలు అందజేసిన దాతలకు ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాధవ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించా లని, క్రీడలతో మానసిక ప్రశాం త తతో పాటు శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, గెలు పోటములు ఆటల వరకే ఉం డాలని అన్నారు. ఈ కార్య క్ర మంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు రామగుండము పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి. రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్ రామ్ జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం ,రాష్ట్రం అబివృద్ది ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు. ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు ,ఎ ఆర్ ఎసిపి ప్రతాప్ , ఇన్స్పెక్టర్ లు సతీష్ ,ప్రేం, శ్రీనివాస్ , ఆర్ఐ లు దామోదర్ , శ్రీనివాస్ , మల్లేశం ,ఆర్ ఎస్ ఐ విశ్వజా , సిసి హరీష్ , సిబ్బంది పాల్గొన్నారు.





## కేంద్ర రక్షణ శాఖ మంత్రిని సన్మానించిన ఆదిలాబాద్ ఎంపీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ లో ఉన్న రక్షణ శా ఖ కు చెందిన ఎయిర్ ఫీల్డ్ ని అభివృద్ధి పరచడానికి మా కె లాంటి అభ్యంతరం లేదని వి మానయాన శాఖకు అనుమ తించిన శుభ సందర్భంగా కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు కృ త జ్ఞతలు తెలియజేస్తూ శుక్ర వారం డిల్లీ లో ఆదిలాబాద్ పా ర్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శాలువా కప్పి సత్కరించారు. నగేష్ తో పాటు మల్కాజిగిరి ఎం.పీ ఈటెల రాజేందర్, సి ర్పూర్ టీ శాసన సభ్యులు పా ల్వాయి హరీష్ బాబు ఉన్నా రు.



## బాబూ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**బెజ్జూర్ ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో శనివారం దళిత జాతి ముద్దు బిడ్డ భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్117 జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి తిరుపతి మాట్లాడుతు. స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజ మైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసా ధారణ ప్రతిభావంతుడైన వక్త అని అన్నారు. బాబుజగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం. అని అన్నారు ఒక సామాన్య రైతు కుటుంబంలో బాబూ జగ్జీవన్ రామ్ జన్మించారు.ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని తేలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ ,ఎస్టి మోర్చా అధ్యక్షులు మేస్త్రం రాజారాం, మాజీ సర్పంచ్ గూడా రాకేష్, మాజీ ఎంపిటిసి ఎలాది నారాయణ, బెనికి శ్యాంసుందర్ , చిప్పకూర్తి వెంకటి, డోకే మహేష్ ,లింగం పద్మాకర్ ,పురుషోత్తం ,శ్రావణ్ గౌడ్ నీకూరి రమేష్,శంకర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)** భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల ను తాండూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ చెక్ జీవన్ రా%శీ% ఫోటోకు దండ వేసి మాట్లాడుతూ జగ్జీవన్ రా%శీ% గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని ఆయన జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ కాంగ్రెస్ నాయకులు మామిడాల రాజేష్ మోయిన్ తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**మందమర్రి , ఏప్రిల్ 05 ( ప్రజాజ్యోతి ):** మందమర్రి పట్టణంలోని నిరుపేద కుటుంబానికి యూత్ ఫార్ సొసైటీ ఆధ్వర్యంలో శనవారం ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని మూడవ జూన్ ఏరియాలో నివాసం ఉంటున్న కుమారస్వామి భవాని దంపతుల కుమారుడు అఖిలేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న యూత్ సభ్యులు అఖిలేష్ కుటుంబానికి అండగా నిలిచి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద తిరుమల్ రెడ్డి, రాయబారపు కిరణ్, రవి కిరణ్, ఉదయ్, మహేందర్, చోటు, గణేష్, రాజేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వర్గాల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం: జిల్లా కలెక్టర్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్



దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ముస్లింలు మద్దతివ్వాలి

### బిజెపి నేత కొయ్యల ఏమాజి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ముస్లింల మేలుకొరకు తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ముస్లింలు, దేశ ప్రజలు అందరూ మద్దతివ్వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కల్యాణి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రదాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం గొప్ప విషయం అని తద్వారా నిరుపేద ముస్లింలకు లాభం చేకూరుతుందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగానే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. వక్ఫ్ బోర్డ్ వద్ద దేశంలో సుమారుగా 9 లక్షల ఎకరాలు , రాష్ట్రంలో 72 వేల ఎకరాలు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 వేల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని అవన్నీ కొంతమంది కబంధ హస్తములలో ఉన్నాయని అన్నారు. పేద ముస్లింలకు




లబ్ధి చేకూర్చడమే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని వారు పేద ముస్లింలను మోసం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, అసంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ ,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు బోల్లెడ్ల కేశవరెడ్డి , ఉప్పుల మోహన్ , యువ నాయకుడు కునిరాజుల అరవింద్ మహిళా మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల బీసీ మోర్చ జిల్లా నాయకులు ఆకుల శంకర్ పట్టణ కార్యదర్శి సల్లం సుమలత , ఎర్రోజు శ్రీనివాస్ ,పుల్లరి రాము, తదితరులు పాల్గొన్నారు.

# 1వ, 3వ, 5వ సెమిస్టర్ల డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లింపుకు అవకాశం

### కేయూ డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లించండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 11వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న మొదటి, మూడవ, ఐదవ, సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని ఆన్లైన్ లో 'ఆక్టోపాడ్' ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు, ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యా సంవత్సరం వృధా కాకుండా ఈ అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఇతర వివరాలకు కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ లో కోఆర్డినేటర్ రఫీక్ ని ఈ ఫోన్ నెంబర్ 7013530814, 9959269975లో సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.



# ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఎస్ డబ్లు ఎఫ్ యూనియన్ నాయకుల డిమాండ్

## ఆర్టీసీ డిపోల ఎదుట ధర్నా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్క రించాలని ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలోని అన్ని డిపోల ముం దు ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూని యన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మి కుల సమస్యలు పరిష్కరించా లని, వివిధ సమస్యలపై ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ సంస్థలో దశాబ్దాల కాలం సంస్థ అభివృ ద్ధి కోసం రక్తం చెమటగా మా ర్చి పనిచేసి వయసు పరిమితు ల రీత్యా సంస్థ నుండి ఉద్యోగ విరమణ చేసి జీవనం సాగిస్తు న్న వారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 24000 మంది ఉం టారని, పనిచేసిన కాలంలో చాలీచాలని జీతంతో కూడా సంస్థ అభివృద్ధి కోసం అంకితా భావంతో పనిచేశారని వారు వాపోయారు. అలా ఆర్టీసీకి సేవ చేయడానికి వారి కుటుం బ సభ్యులు అనేక త్యాగాలు చేశారని, వారు చేసిన త్యాగా లను యాజమాన్యం గుర్తించు కుంటుందని, తన జీవితాలకు ఆసరాగా ఉంటుందని భావిం చారు కానీ ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ స్కీం లేదని, కేవలం పిఎఫ్ లో అంతర్భా గంగా ఉన్న ఈపీఎస్ స్కీం ద్వా ర పొందే నామమాత్రపు పెన్షన్ మాత్రమే పొందుతున్నారని అన్నారు. దీంతోపాటు స్టాప్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ ద్వా రా కొంత మొత్తం ఆర్థికసాయం పొందుతూ అతికష్టమైన తమ కుటుంబాలను పోషించుకుం టున్నారని పేర్కొన్నారు. ఇన్ని శతాబ్దాలు పనిచేసిన తర్వాత కూడా తమ జీవనం ఇంత దు ర్భరంగా ఉండటానికి కారణం ఎవరో తెలియక తమపైనే కో పం తెచ్చుకుంటూ బతికి డు స్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుడు రిటైర్ అయిన త ర్వాత ఆర్టీసీ యాజమాన్యం నుండి తమకు వచ్చే అదనపు ఆదాయం ఏమీ లేవని, పీఎఫ్ లో దాచుకున్న సొమ్ము, చట్టం ప్రకారం గ్రాట్యుటి ,రిటర్మెంట్ నెల జీతం, ఎస్బిటిలో తాను జ మ చేసిన డబ్బులు వడ్డీతో స హా, లీవ్ ఎన్కామ్మెంట్ డబ్బు లు పొందడం, వేతన ఒప్పందా ల సమయంలో రావాల్సిన ఏరి యాల్స్, సిసిఎస్ లో దాచుకు న్న డబ్బులు పొందడం మిన హా మిగతా ఎలాంటి యాజ మాన్యం నుండి అదనపు ఆదా యం ఉండదని అన్నారు. వీట న్నింటినీ ఏది ఆర్టీసీ సంస్థ ప్ర భుత్వం గానీ ఉట్టి పుణ్యానికి ఇచ్చేది ఏం లేదని, 2019 లో సంస్థ రిటైర్మెంట్ వయస్సు 60 కి పెంచిన తర్వాత 2022 జన వరి నుండి మాత్రమే రిటర్మెంట్ అయ్యారు కేవలం జనవరి ఫిబ్రవరి మార్చ్ నెలకు మాత్ర మే టెర్మినల్ లీవ్ ఎన్కామ్మెంట్ చెల్లించారని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా రిటై ర్ అయిన ఏ ఒక్కరికి లీవ్ ఇ న్కాస్మెంట్ చెల్లించలేదని, ఫలి తంగా ఆ కుటుంబాలు తీవ్ర ఆ ర్థిక ఇబ్బందులను ఎదుర్కొం టున్నాయని అన్నారు. అంతో ఇంతో ఆర్థికంగా ఆసరాగా ఉ న్న ఎస్ ఆర్బి ఎస్ కూడా మూ సివేతకు సిద్ధం చేస్తూ కార్మికుల జీవితాలతో ఆటాడుకుంటు న్నారని పేర్కొన్నారు. అనేక డిపోలలోచివరి జీతం కూడా చెల్లించలేదని, సిసిఎస్ కు డ బ్బులు ఆర్టిసి చెల్లించనందున 12 నెలలుగా తమ డిపాజిట్లపై వడ్డీ కూడా పొందలేకపోతు న్నారని అన్నారు. అలాగే 20 17 వేదన ఒప్పందం అమలై రి టర్మెంట్ అయిన వారు వారికి ఇంతవరకు ఆర్పిఎస్ ఫిక్సేషన్ చేసి అమలు చేయలేదని, వా రికి ఆరియర్స్ ఎంత వస్తాయో ఎప్పుడు చెల్లిస్తారో చెప్పడం లే దని అన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని, రిటర్మెంట్ అయిన నెలలోనే గ్రాడ్యుటితో సహా అన్ని బకాయిలు చెల్లిం చాలని, మెడికల్ అటెండెన్స్ కు సంబంధించి రిటైర్ అయిన ఉద్యోగులకు వైద్య సదు పా యం పెంచాలని, 10 లక్షల పెం చాలని రిటైర్ ఉద్యోగి, మరి యు స్పౌజు వులకు సూపర్ లగ్జరీ వరకు ఉచిత ప్రయాణం అనుమతించాలని, కనీస పెన్ష న్ తొమ్మిది వేలుగా నిర్ణయిం చాలని, చివరి నెల జీతం లో సగం పెన్షన్ గా ఇవ్వాలని, 20 22 నవంబర్ 4న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అర్హులైన అందరికీ అయ్యర్ పెన్షన్ చెల్లించాలని, క్లారిఫి కే షన్ పేరుతో జెయింట్ డిక్లరేష న్ రీజెక్ట్ చేయరాదని, అయ్య ర్ పెన్షన్ ఏరియర్స్ ను ఇన్కా మ్ టాక్స్ పరిధి నుంచి తొల గించాలని, అలాగే ఆర్టీసీ నుం చి రిటర్న్ అయిన వారికి ఆస రా పెన్షన్ గ్రాంట్ చెల్లించాలని, అలాగే తెల్ల రాషన్ కార్డ్ జారీ చేయాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇందులో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపెల్లి భీమ్ రావ్, అలాగే డిపో రీజియన్ అధ్యక్షులు య స్.భీమ్ రావ్, డిపో కార్యదర్శి యం.ఆశన్న, వెంకటేష్ , అశో క్, దత్తు తదితరులు పాల్గొ న్నారు.



# ఢిల్లీకి బయలుదేరిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దుబర్ పేట్ గ్రామా నికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు, ఆదివాసి సకల క ళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కా త్లే శ్రీధర్ బృందం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించబోయే జయతి జయ మామ భారతం అనే కార్యక్రమం లో పాల్గొనేం దుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆది వాసి కళాకారుడు, ఆదివాస సకల కళా సంక్షేమ సంఘం డై రెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ గణతంత్ర వేడుకలలో భాగంగా నెల రోజులు పాటు డిల్లీలో ని ర్వహించిన కార్యక్రమంలో భా గంగా నృత్యం చేసిన కళాకారు లను ఎంపిక చేసి మరోసారి వీడియో రికార్డింగ్ డాక్యుమెం టేషన్ కోసం ఢిల్లీకి ప్రత్యేక వి మానంలో బయలు దేరుతు న్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కా త్లే ఆనంద్, కళాకారులు గంగో త్రి, రీతు తదితరులు పాల్గొ న్నారు.

# గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ బదిలీ

## కొత్త మేనేజర్ గా వి ఎల్ ఎన్ ప్రసాద్ బాధ్యతలు



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** గత కొంతకాలంగా అనేక అవి నీతి అక్రమాల ఆరోపణలు ఎ దుర్కొంటున్న ఉట్నూర్ గిరిజ న సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ ఎల్ కె రామానంద ఎట్టకేలకు బదిలీ అయ్యారు. రామానందం ను హైదరాబాద్ లోని ముఖ్య కార్యాలయానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో హైదరాబాద్ ముఖ్య కార్యాలయం నుండి ఉట్నూర్ నూతన డివిజనల్ మేనేజర్ (పేక్ ) %ఉ% జిపిసిఎం సొసైటీ ఉ ట్నూర్ సీనియర్ మేనేజర్ గా వి ఎల్ ఎన్ ప్రసాద్ బదిలీపై వ చ్చారు. ఈ మేరకు ప్రసాద్ శుక్ర వారం సాయంత్రం ఊట్నూ రు లోని తన కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించా రు. ఇదివరకు పని చేసిన డి వి జనల్ మేనేజర్ ఎల్ కె రామా నందం ప్రధాన కార్యాలయ ము హైదరాబాద్ నకు బదిలీ పై వెళ్ళారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**బోథ్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ నేటి సమాజానికి ఆదర్శప్రాయుడు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారులతోనే ఆటలా..

## అడ్వకేట్ ముసుగులో ప్రభుత్వ స్థలంలో ఆక్రమ నిర్మాణం

## అధికారులు అడ్డుకుంటున్నా లెక్కచేయని వైనం

## అడ్వకేట్ తీరుపై స్థానికుల విమర్శలు

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 05(చెన్నూరు)** తప్పును వేలెత్తి చూపా ల్సిన వారే దారి తప్పుడు పద్దతిలో అక్రమ నిర్మాణం చేపట్టి ప్రభుత్వ స్థల ఆక్రమణకు యత్నిస్తున్న ఉదంతం చెన్నూరులో చోటు చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో గల ప్రభుత్వ స్థలంలో ఓ అడ్వకేట్ చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని అధికారులు అడ్డుకుంటున్నా వారి హెచ్చరి కలను లెక్కచేయకుండా దర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతూ, అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నట్లు స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 25ఏళ్ల క్రితం చెన్నూరు శివారు సర్వే నెం 631గల ప్రభుత్వ స్థలాన్ని కొందరు వీఆర్ఏ కుటుంబ సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం కొంత స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించగా, నేడు అదే స్థలంలో పట్టణానికి చెందిన ఓ అడ్వకేట్ అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్ఏ కుటుంబ సభ్యుల పిర్యాదుతో సంఘటనా స్థలానికి చెన్నూరు తహసీల్దార్ మల్లిఖా ర్జున్‌తో పాటు చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ అట్టి స్థలం ప్రభుత్వ స్థలమని పేర్కొంటూ, అట్టి నిర్మాణాన్ని నిలిపివేయాలని అడ్వకేట్‌ను హెచ్చరించినప్పటికీ, వారి ఆదేశాల ను ఏ మాత్రం లెక్కచేయకుండా యదేశ్చగా ఇంటి నిర్మాణం చేపట్టడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. న్యాయం చేయాల్సిన న్యాయవాదే ఇలా తప్పుడు మార్గంలో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నిస్తూ, ధర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతుండడం సబబు కాదని, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించే వారేంత వారైనా సంబంధిత అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు..మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ చెన్నూరు



మున్సిపల్ పరిధిలో అనుమతు లు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టే వారేంత వారైనా ఉపేక్షించేది లేదు. 5వ వార్డు ఇందిరా నగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న ఇంటికి ఎలాంటి అను మతులు లేవు. ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని హెచ్చరించినప్పటికి వారిలో మార్పు రాలేదు. అనుమతులు లేకుండా చేపడుతున్న అట్టి ఇంటి నిర్మాణంపై తప్పక చర్యలు తీసుకుంటాం.



# మైనారిటీ ప్రెసిడెంట్ పుట్టినరోజు వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ మైనార్టీ ప్రెసిడెంట్ అలీ భాయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేసిన బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బానీ అరుణ్ వాజిద్ , కాంపల్లి రాజాం , సుందర్ రావు, అస్లాం, ఖలీల్, కలీం, మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్, మనీ, అఖిల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు...

# థాబాలలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**థాబా నిర్వాహకులకు నిజా యితీతో పనిచేసి సక్రమ మా ర్గం లో సంపాదించాలి**

**ప్రతి ధాబాలో సీసీటీవీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి**

**ధాబాలలో మద్యం గంజాయి, సేవించడం అమ్మడం నిషేధం**

**ఉల్లంఘించిన ఓనర్లపై, నిర్వా హకులపై కేసులు**

**మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు**

**థాబా ఓనర్లు నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ**



ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి) ఇకనుండి దాబా హెూటళ్లలో మద్యం సిట్టింగ్ లు, మద్యం విక్రయించడం, సేవించడం లాంటి కార్యక్రమాలు కొనసా గించినట్లయితే చట్టపరంగా చ ర్యలు తీసుకుంటామని దాబా హెూటళ్లలో ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలు జరగదానికి వీలులేదని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చ రించారు. జిల్లా వ్యాప్తంగా జా తీయ రహ దారి పై అంతర్రాష్ట్ర రహదారి పై ఉన్న ధాబాల ని ర్వాహకులు, ఓనర్ల తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ స్థానిక గుడి హత్నూర్ మండల కేం ద్రంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలు నిర్వహించ కూడదని, కఠినంగా తెలియ జేశారు. ముఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకం, గంజాయి, మాదక ద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చే స్తూ, ధాబాలను తాత్కాలికం గా సీజ్ చేయడం జరుగు తుం దని హెచ్చరించారు. దాబాల లో మద్యం సేవించడం వల్ల వాహన ప్రమాదాలు సంభ విం చి ప్రాణనష్టం పెరుగుతుందని ప్రమాదాల నివారణకు ఇలాం టి చర్యలు చేపడుతున్నట్లు తె లియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలను కూడిన మం చి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కెమెరాలలో ధాబాలలో వ స్తున్న వారు, వెళ్తున్నవారు, ధా బా పరిసర ప్రాంతాలు, హైవే లాంటి ప్రదేశాలు పూర్తిగా నిక్షి ప్తమయ్యే విధంగా చూసుకోవా లన్నారు. థాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పా ర్కింగ్ స్థలాలలో మాత్రమే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో నూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరా దని తెలియజేశారు. ధాబాల లో ఎలాంటి అసాంఘిక కార్య కలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడినా, ఆ యుధాలు కనిపించినా, గంజా యి, మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీ సులకు సమాచారం అందిం చాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. దాబాలలో ప నిచేసే ప్రతి ఒక్క వ్యక్తి వివరా లు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉండాలని, వారి వేలిముద్ర లను సంబంధిత పోలీస్ స్టేష న్ లో నమోదు చేయాలని సూ చించారు. నిజాయితీతో పనిచే సి సక్రమమార్గంలో సంపాదిం చుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. దా బాలలో పనిచేసే వ్యక్తులపై ఎ లాంటి మునపటి కేసులు న మోదు అయి ఉంటే వారిపై ప్ర త్యేక శ్రద్ధ వహిస్తూ జాగ్రత్తలు వహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ సిహె చ్ నాగేందర్, సిఐలు డి సాయి నాథ్,కే ఫణిందర్, వెంకటేశ్వ రరావు, భీమేష్, ఎస్ఐలు మ హేందర్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు థాబా నిర్వాహకు లు ఓనర్లు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**అదిలాబాదులో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి**



ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి) బాబు జగ్జీవన్ రామ్ ను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకొ ని ఆయన చూపిన మార్గంలో, అడుగుజాడల్లో నడుచుకోవా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పి లుపునిచ్చారు.డా,, బాబు జగ్జీ వన్ రాం 118 వ జయంతి సం దర్భంగా స్థానిక ఎస్సీ కార్పొరే షన్ కార్యాలయం వద్ద విగ్రహా నికి, ఎస్ టియు భవన్ లో బా బూ జగ్జీవన్ రామ్ చిత్ర పటాని కి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, తో పాటు జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్, శాసనసభ్యులు పా యల్ శంకర్, అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, సంఘా నా యకులు, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, ఎస్పీ అఖి ల్ మ హాజన్, శాసన సభ్యులు పా యల్ శంకర్ లు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. నేటితరం విద్యార్థులు ఆయన ను స్పూర్తిగా తీసుకుని ఆయ న అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బాబు జగ్జీవ న్ రామ్ (1908-1986) బీహా ర్ కు చెందిన భారత స్వాతం త్ర్య సమర యోధుడు అని, రా జకీయ నాయకుడని, ఆయన దళిత సమాజానికి చెందిన ప్ర ముఖ నాయకుడు , భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రారంభ జీవితం విద్య జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5, 1908న బీహా ర్‌లోని అర్రా జిల్లాలోని చాం ద్వాగ్రా మంలో ఒక దళిత కు టుంబంలో జన్మించారని అ న్నారు. ఆయన తండ్రి శోభీ రా మ్ ఒక రైతు అని, జగ్జీవన్ రా మ్ ప్రారంభ విద్య ఆయన గ్రా మంలోనే జరిగిందని, తరువా త ఆయన బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదివా రని పేర్కొన్నారు. జగ్జీవన్ రా మ్ 1928లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి భారత స్వాతం త్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఆయన 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, బ్రిటిష్ అధికారు లచే జైలు పాలయ్యారని అ న్నారు.1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత, జగ్జీవన్ రామ్ భారత రాజ్యాం గాన్ని రూపొందించిన రాజ్యాం గ సభలో సభ్యుడయ్యారని అన్నారు. తరువాత ఆయన లోక్‌సభ (భారత పార్లమెంటు దిగువ సభ) సభ్యుడిగా పనిచే శారని, కార్మిక, వ్యవసాయం, రక్షణతో సహా వివిధ మంత్రిత్వ శాఖలను ని ర్వహించారని అన్నారు.

**పనిచేసిన కీలక పదవులు:1.**

కార్మిక మంత్రి (1946-1952)

వ్యవసాయ మంత్రి గా (195 2-1956),రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా (19 56-1957),రక్షణ మంత్రివ్వు (1970-1974, 1977-1979) భారత ఉప ప్రధాన మంత్రిగా (1979) లో వారసత్వం బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యా యం సమానత్వం యొక్క వి జేత అని. దళిత సమాజం , ఇ తర అణగారిన వర్గాల అభ్యు న్నతి కోసం ఆయన అవిశ్రాం తంగా కృషి చేశారని అన్నారు. భారతదేశసార్వభౌమాధికారం, భద్రతకు ఆయన బలమైన న్యాయవాది కూడా అని పేర్కొ న్నారు.జగ్జీవన్ రామ్ జులై 6, 1986న మరణించారు, కానీ ఆయన వారసత్వం భారతీ యుల తరతరాలకు స్ఫూర్తి నిస్తూనే ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ శా ఖ అధికారులు సునీత, మనో హర్, సంఘ నాయకులు మ ల్యాల భాస్కర్, సాయి, మనో జ్, మల్లేష్, అల్లూరి భూమన్న, సాంఘ నాయకులు, జిల్లా అ ధికారులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

---



# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిణి కుష్బూ గుప్తా**

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి) సంక్షేమ పథకాల ఫలాలు ప్ర జలకు సక్రమంగా అందినప్పు డే మహనీయుల కలలు సాకా రమవుతాయని ఐటీడీఏ ప్రా జెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాల యం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా ని వాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఈ ఈ తానాజీ, పీ హెచ్ ఓ సందీప్ కుమార్, ఏ పీయూ పివిటిజి మనోహర్, మేనేజర్ శ్యామల, డిపిఒ ప్రవీ ణ్, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

**యువత అభివృద్ధి మహ నీ యుల బాటలో నడిచినప్పుడే సాధ్యం**

**అత్యధిక సమయం కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**

**118 వ జయంతి ని డిపిఓ కార్యాలయంలో నిర్వహణ**

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చే సిన సేవలు మహెూన్నతమైనవి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని యువత అభివృద్ధి మహనీయుల బాటలో నడిచినపుడు అది సాధ్యమవుతుందని, అత్యధిక సమయం కేంద్ర మంత్రిగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీ వన్ రామ్ అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహ జన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా పోలీసు సిబ్బంది స మక్షంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. మొదటగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ డాక్టర్ బా బు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ని వాళులర్పించారు. అనంతరం డిఎస్పీలు, జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయ సిబ్బంది డాక్ట ర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర ప టానికి పూలతో నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, అణగారిన వర్గాలకు అందు బాటులో ఉంటూ వారి అభ్యు న్నతికి పాటుపడిన వ్యక్తి డాక్ట ర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. యువత అభి వృద్ధి మహనీయుల బాటలో నడిచినప్పుడే సాధ్యమవు తుందని తెలిపారు. డాక్టర్ బా బు జగ్జీవన్ రామ్ రాజ్యాంగ రచనలో, రాజ్యాంగం లో అన గారిన వర్గాల అభివృద్ధికి కీలక మార్పులు సంభవించినప్పుడు తన వంతు ముఖ్యపాత్ర పో షించారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సమయం లో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన సందర్భంలో గ్రీన్ రె వల్యూషన్ నిర్వహించిన కార్య క్రమాన్ని తెలియజేశారు. ఇండో పాక్ యుద్ధం సందర్భంలో దేశ రక్షణ శాఖ మంత్రిగా ఉండి భా రతదేశ విజయాన్ని సాధించ డంలో కీలక పాత్ర పోషించారు అని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అ త్యధిక సమయం కేంద్ర మంత్రి గా పనిచేసి తన వంతు ము ఖ్యపాత్రను పోషిస్తూ ప్రజలకు మంచి సేవలు అందించడ జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పో తారం శ్రీనివాస్, సిహెచ్ నాగేం దర్, డిపిఓ కార్యాలయ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రిక్షా కాలనీలో సీతారామ కళ్యాణ మహెూత్సవం





**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రీక్షా కాలనీలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగం గా నేడు సీతారామ కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గత సంవ త్సరం రిక్షా కాలనీకి చెందిన గు ల్చెట్టి సుభద్రబాయి స్వర్గీయ గుల్చెట్టి హనుమాన్ లు పేరిట సుభద్ర భాయి సీతారామ ఆల య నిర్మాణం కోసం 21 లక్షల రూపాయలు స్థలాన్ని 1,50,0 00 తో దత్తాత్రేయ విగ్రహం, శివలింగ నంది విగ్రహం సుమా రు మొత్తం కలిపి 25 లక్షలు రూపాయలు ఆలయ నిర్మాణం కోసం వేచ్చించారు. ఆమెతో పా టు కాలనీ వాసులు ఆలయ కమిటీ సభ్యులు అందరు కలి సి సుమారు 50 లక్షల రూపా యల వరకు ఆలయ నిర్మాణం కొరకు ఖర్చు చేసి ఆలయాన్ని నిర్మించారు. స్వస్థ శ్రీ చంద్ర మా నేనా శ్రీ విశ్వవాసు నామ సం వత్సర చైత్రమాస శుక్లపక్షం ఆదివారము రోజూ మధ్యాహ్న ము12. 5నిమిషాలకు పుష్య మి నక్షత్ర మిధున లగ్న యం దు వరుదురఘు వంశద్ధములు అయోధ్య నగరపతి శ్రీ శ్రీ దశ రథ మహారాజు ప్రథమ పుత్రు డు సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూపుడు అయినా చిరసా ల శ్రీ రామచంద్రస్వామి వధు వు, నిమి వంశోధ్భవులు. మిథి లా నగరాధిపతి.శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి అయి న శిరసాల సౌభాగ్యవతి శ్రీ సీ తామాలక్ష్మి తో కళ్యాణ మహెూ త్సవ వేడుక జరుపనున్నట్లు తెలిపారు. సమస్త పట్టణవా సులు సంజయ్ నగర్ రీక్షా కా లనీ, టెలర్ కాలనీ సమస్త ఆది లాబాద్ పట్టణ బాంధవులు భక్తులు, చిన్నా, పెద్దలు సకు టుంబ సమేతంగా సపరివార సమేతంగా విచ్చేసి సీతారా ముల వారి ఆశీస్సులను పొం దవలెనని మాస హృదయ రిక్షా కాలనీవాసులు కోరారు. సీతారామచంద్ర స్వామి ఆల య కమిటీ రీక్షా కాలనీవాసు లు కళ్యాణ మహెూత్సవం అ నంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వ హిస్తున్నట్లు ఆదిలాబాద్ రిక్షా కాలనీ ఆలయ కమిటీ సభ్యు లు తెలిపారు.

# మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం

**ఖానాపూర్,కడెం మండలాల్లో జైబాపు...జైభీం...జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిన ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**కడెం ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** రాజ్యాంగాన్ని ఖూనీ చేయడా నికి బిజెపి, ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని, రాజ్యాంగం ను కా పాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందని ఖానాపూర్ నియో జవర్గ శాసనసభ్యులు వెడ్మ బొ జ్జు పటేల్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని స త్తెనపల్లి,అడవి సారంగాపూర్, తర్లపాడు, పాత తర్లపాడు, అదే విధంగా కడెం మండ లం లోని ఉడుంపూర్, కల్లెడ, నవా బ్ పేట, పాండ్వాపూర్, గ్రామా లలో జైబాపు, జై భీం, జై సంవి ధాన్ కార్యక్రమాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ నిర్వహించా రు. గ్రామాల్లో రాజ్యాంగంపై ప్ర తిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనా దు దేశంలో అలముకున్న చీక ట్లను తొలగించడానికి మహా త్మా గాంధీ అహింసాయుత మార్గంలో ఉద్యమాన్ని చేపట్టి దేశాన్ని విముక్తి చేశారని, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రా జ్యాంగాన్ని రచించి కోట్ల మంది తలరాతలు మార్చారని అన్నా రు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని సర్వ నాశనం చేస్తూ రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు పూనుకుంద నీ, రాజ్యాంగ రక్షణకై కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,ప్రతి ప క్షనేత రాహుల్ గాంధీ పోరాడు తున్నారని, ప్రతి ఒక్కరూ రా జ్యాంగ రక్షణ కొరకు ఈ పోరా టంలో భాగస్వాములు కావాల న్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పేదల, శ్రామికుల, విద్యా ర్థుల, తాడిత పీడిత ప్రజల హ క్కులకై పోరాటం చేస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ ఒక దళి త నేతగా ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా దేశంలోని బడుగు బ లహీన వర్గాల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేసిన నాయకుడు అని డీసీసీబీ చైర్మన్ అడ్డి భో జారెడ్డి అన్నారు. బాబు జగ్జీవ న్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వం లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని జగ్జీ వన్ రామ్ చౌక్ లో గల ఆయ న విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. హరిత విప్లవానికి నాంది పలికి దేశంలో వ్యవసా యరంగంలో ఆధునిక సంస్కర ణలు చేసిన మహానుభావుడని కొనియాడారు. ఇలాంటి మహా నీయుల జయంతి వర్థంతుల ను ఘనంగా నిర్వహించి వారి చేసిన సేవలను స్మరించుకోవ డంతో పాటు వారి ఆశయాల కు అనుగుణంగా నడుచుకోవా లని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, తాజా మాజీ కౌన్సిలర్ బండారి సతీష్, నాయకులు బూర్ల శంక రయ్య,దాసరి ఆశన్న,యెల్టీ భోజా రెడ్డి, సుధాకర్ గౌడ్, కం దుల సుకేందర్, రమేష్, ఎల్మ రామ్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సి వర్గీకరణపై ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్**

**ఉట్నూర్‌లో ఘణంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జివన్ రాం జయంతి**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్ట మొదటి సారిగా ఎస్సీ వర్గీకరణ పై చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ప్రజా ప్రభుత్వం తీ సుకుందని, అన్ని వర్గాలకు స మన్యాయం చేకూర్చేందుకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఉ ట్నూర్ మండల కేంద్రంలో భా రత ఉపరాష్ట్రపతి బాబు జగ్జీ వన్ రామ్ జయంతి ఉత్సవా లలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రా మ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మె ల్యే మాట్లాడారు. ఎస్సీ 59 ఉ పకులాలకు సమన్యాయం చే కూర్చేందుకు వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి దేశంలోనే ప్ర థమంగా నిలిచామని తెలిపా రు. డా.బాబాసాహెబ్ అంబే ద్కర్, బాబు జగ్జీవన్ రామ్ అ డుగు జాడల్లో నడచి వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ప్రభు త్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కాం గ్రెస్ పార్టీ నాయకులు తదితరు లు పాల్గొన్నారు.



# బాపు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు పోవాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరి ఆ లోచనలో మార్పు రావాలని ఆయన ఆశయ, సిద్ధాంతాలు నువ్వ ప్రేరణగా తీసుకుంటూ ముందుకు పోవాల్సిన అవస రం ఉందని మాజీ మంత్రి జో గు రామన్న అన్నారు. శనివా రం బాబు జగ్జీవన్ రామ్ చౌక్ లో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ యన విగ్రహం వద్ద పూలను సమర్పించి గౌరవ వందనం తెలియజేశారు. మహనీయుడు జన్మదిన శుభ సందర్భంగా ప్ర తి ఒక్కరికి శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం జోగు రామ న్న మాట్లాడుతూ బాబు జగ్జీ వన్ రామ్ మొట్ట మొదటి ఉప ప్రధానిగా పనిచేసి భారతదేశా నికి ఎంతో స్ఫూర్తి ప్రేరణ కలి గించారని పేర్కొన్నారు. అదేవి ధంగా స్వాతంత్ర సమరయోధు డిగా ఆయన సేవలు ఎంతగా నో ఫలించాలని, కుల రహిత సమాజం కోసం ఎల్ల వేళలా కృ షి చేయడమే కాకుండా పేద బ డుగు బలహీన వర్గాల అభ్యు న్నతికి కృషి చేశారన్నారు. నే డు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు పో తూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు లు అజయ్, నారాయణ, మె ట్టు ప్రహ్లాద్, వేణుగోపాల్ యా దవ్, బట్టు సతీష్, భోజన్న, మ ద్దుల ఉష అన్న, గంగన్న, సం తోష్ రెడ్డి, ముక్కెర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** బీ.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభను అట్టహాసంగా జరపను న్నట్లు మాజీ మంత్రి, జిల్లా అ ధ్యక్షులు జోగు రామన్న తెలి పారు. సభ విజయవంతానికి చేపట్టాల్సిన కర్యాచరన పై శని వారం జిల్లా పార్టీ కార్యాలయం లో అదిలాబాద్, జైనథ్, బేల, రూరల్ మండలాల నాయకు లు,నేతలతో సమావేశం నిర్వ హించారు, బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభ చరిత్రలో నిలి చే స్థాయిలో ఉంటుందని, అం దుకు పార్టీ కార్యకర్తలంతా కలి సికట్టుగా పని పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ నెల 27 న వరంగల్ లో జరగ నున్న బహిరంగ సభ , పార్టీ ర జతోత్సవ కార్యక్రమాల నిర్వా హణ అంశంపై సమావేశంలో దిశా నిర్దేశం చేస్తూ పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమం లో లింగారెడ్డి, సావాపురే విజ య్, మారిశెట్టి గోవర్ధన్, ఉష న్న, ప్రభాకర్, భోజన్న, నల్ల మ హేందర్, వేణు యాదవ్, బట్టు సతీష్, దేవన్న, గంద్రత్ రమే ష్, కొమ్రరాజు, దేవదాస్, గం గారెడ్డి తదితరులు పాల్గొన్నా రు.



## దేశానికి అనేకమైన సేవలు అందించిన మహానుభావుడు బాపు జగ్జీవన్ రామ్

### ఎమ్మెల్యే పాయాల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్ లోనే అతి చిన్న వయసులోనే దేశ ఉప ప్రధానిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి అనేక మైనటువంటి సేవలు అందించి న మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే పాయాల్ శంకర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని అదిలాబాద్ పట్ట ణంలో అధికారికంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, రాజర్షి షా, ఎస్పీ అఖి ల్ మహాజన్ లతో కలిసి ఎమ్మె ల్యే ముఖ్య అతిథిగా హాజర య్యారు. ముందుగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ అతి చిన్న వయసులో దేశ రాజకీయాల ప్రబాహితం చేసే సామాజికత నాన్ని వెనుకబడన తనాన్ని దూరం చేయాలని, వివక్ష లేన టువంటి సమాజాన్ని నిర్మించా లని ఆలోచనతో ముందుకు సాగరని గుర్తు చేశారు. ఈ దే శానికి ఒకపక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మరోపక్క బాబు జగ్జీవన్ రామ్ వీరు ఆలోచన లు ఎప్పుడు కూడా ఈ సమా జమంతా వివక్ష లేని సమాజం నిర్మాణం కావాలని గొప్పగా కలలుగన్నారన్నారు. ఈరోజు భౌతికంగా మన మధ్య లేనప్ప టికీ వారి ఆశయాలకు అనుగు ణంగా మనమందరం ముందు కు వెళ్లాలన్నారు. జయంతి వ ర్ధంతి ఉత్సవాలలో అనేక సం దర్భాల్లో మాట్లాడే మాటలు మనం ప్రతి ఒక్కరం నిత్య జీవి తంలో రోజుకొకసారైనా గుర్తు చేసుకోవాలన్నారు. వారి ఆలో చనలకు విదంగా మనం అంద రం ముందుకు వెళ్లాలని సూ చించారు.



## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

### రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలంలోని జామి డి, గేర్జం గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు... జై భీమ్... జై సంవి ధాన్ పాద యాత్ర నిర్వహిం చారు. ఇచ్చోడ మార్కెట్ చైర్మ న్ కొమ్రం సత్యవతి కోటేష్, ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. దీనికి ముఖ్య అతిథు లుగా బోథ్ నియోజవర్గ ఇన్చా ర్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడారు. మన దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్న బిజె పి పార్టీ విధానాలను ఎండ గ ట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభి వృద్ధి, అమలు చేస్తున్న సంక్షే మ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియోజ క వర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూ రు లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్, జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షేక్ మహ బూబ్, మాజీ సర్పంచ్ హరీష్, నాయకులు హరన్, మారుతి పటేల్, రాథోడ్ సంజీవ్, ఆశ న్న,తుకారం, గంగా ప్రసాద్, రమేష్, కదం శివాజీ, షఫీ అహ్మద్, గేర్జం పటేల్ లచ్చు పటేల్, షేక్ ఫారుక్, హుస్సేన్ ఖాన్, సందీప్ కిలారే, కిలారే ప్రమోద్, కదం శివ, రాథోడ్ దు దిరాం, రాథోడ్ రవి, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క పోలీసుకు క్రమశిక్షణ తప్పనిసరి

### పరేడ్ వల్ల క్రమశిక్షణ, ఆరో గ్యం అభివృద్ధి

### ప్రతి శనివారం పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పరేడ్ నిర్వహణ

### సిబ్బందికి వారాంతపు సెలవు అమలు

### పరేడ్ మానసిక ఉల్లాసం, సి బ్బంది మధ్య సంబంధాలను మెరుగుపరుస్తుంది

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 5, (ప్రజా జ్యోతి)** సిబ్బంది మధ్య సత్సంబంధా లు మెరుగుపరచడానికి ప్రతి వారం శనివారం రోజున స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పరే డ్ నిర్వహించబడుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ లో జిల్లా ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొ దటగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి జిల్లా ఎస్పీ కి గౌరవ వందనాన్ని సమర్పించి, పరేడ్ ను ప్రారంభించారు. 9 ప్లాటోన్ లతో కూడిన పరేడ్ విడతల వారీగా జిల్లా ఎస్పీకి గౌరవ వం ద నాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పరేడ్ వల్ల మానసిక ఉల్లాసం, ఆరో గ్యం మెరుగుపడుతుందని తె లియజేశారు. పోలీసు సిబ్బంది మధ్య ఒకరి పట్ల ఒకరికి గౌర వం, సత్సంబంధాలు మెరుగు పడతాయని తెలియజేశారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి పో లీసు క్రమశిక్షణ అనేది మెరుగు పడుతుందని, ప్రతి ఒక్కరికి పోలీసు క్రమశిక్షణ అనేది ము ఖ్యమైనదని తెలియజేశారు. సిబ్బంది కి ఎలాంటి సమస్య లున్న అధికారుల దృష్టికి తీ సుకురావాలని, దానిని పరిష్క రించే దిశగా కృషి చేస్తానని తె లిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి పోలీస్ స్టేషన్ ల వారిగా వా రాంతపు సెలవును అమలు చేయాలని సూచించారు. సి బ్బంది అనవసరంగా విధులకు గైర్హాజరు కాకుండా ఉండాలని సూచించారు. క్రమశిక్షణ తప్పి న ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తప్పవని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ లు ఎల్ జీవన్ రెడ్డి, సిహె చ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు, రిజ ర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బం ది, పోలీసు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# అహంకారంతోనే అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు

### బీజేపీలో అహంకారం పెరుగుతోంది

### నిజాయితీగా సేవ చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం కావాలి

### సేవ చేస్తే ప్రజలే

### జైబాపు జైభీమ్ జైసంవిధాన్ లక్ష్మి పూర్

### పాదయాత్రలో విశ్వప్రసాద్ రావు



**వాంకిడి ఏప్రిల్05( ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కేంద్రం లోని పలు గ్రామలలో ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు జైబాపు జైభీమ్ జైసంవిధాన్ పాదయాత్రలో భాగంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ పై బీజేపీ అగ్రనేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని డీసీసీ అధ్యక్షులు అభిప్రాయపడ్డారు. బీజేపీ నేతల్లో పెరిగిపోతున్న అహంకారానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలు నిజాయితీ, నిబద్ధతలతో పేద ప్రజలకు సేవ చేస్తే ఎన్నికలలో ప్రజలే వారిని గెలిపించుకుంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు చెప్పారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా లక్మి పూర్ ప్రసంగిస్తు. భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో ప్రసంగించిన అమిత్ షా దేశంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్, అంబేద్కర్ అంటూ మాట్లాడటం ఫ్యాషన్ అయిపోయిందని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసారని గుర్తు చేసారు. దీనికి నిరసనగానే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని గౌరవించుకునే కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. బీజేపీ నేతలలో అహంకారధోరణి పెరిగిపోయిందనడానికి అమిత్ షా వ్యాఖ్యలే నిదర్శనమని విశ్వప్రసాద్ రావు అభిప్రాయపడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తుందని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని చెప్పారు. తాజాగా ప్రతి పేదవాడికీ సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్లు కూడా పేదలందరికీ వస్తాయన్నారు. వాటి కోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ కమిటీ సభ్యులే ఇంటింటికీ వచ్చి పేదలకు ఇళ్లను మంజూరు చేయిస్తారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన పేదలు తమ ఇంటికి పునాది వేసిన వెంటనే వారి ఖాతాలోకి లక్ష రుపాయలు నేరుగా వస్తాయని, వీటి కోసం ఎవరికీ ఒక్క రుపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు. ప్రజా ప్రభుత్వంలో తమ పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆలోచించాల్సిన అవసరం లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతల తరహాలో కాకుండా నీతి నిజాయితీ నిబద్ధలతో ప్రజలకు సేవ చేస్తే పేద ప్రజలే వారిని ఎన్నికలలో గెలిపించుకుంటారని ధీమా వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నాలే నారాయణ మాడొకర్ అనిల్, గుర్నాలే మెంగజీ,దుర్గం జీవన్, జాడి సునీల్ అరుణ్, రాజేష్, డోకే భీం రావు, ఓబీసీ సెల్ అధ్యక్షులు గణేష్, హనుమతు, దీపక్ వాడై పండు, భూషణ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి



**వాంకిడి, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సిర్పూర్ టి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన మడావి రాజ్ కుమార్ బైక్ పై బండకాస వైపు వెళ్తుండగా వాంకిడి మండలానికి చెందిన ట్రాక్టర్ అతి వేగంగా వస్తూ బైక్ ను ఢీకొట్టడంతో రాజ్ కుమార్ కు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి శంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ విజయ్ పై శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై పోశెట్టి తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మందమర్రి , ఏప్రిల్ 05 ( ప్రజాజ్యోతి ):** మందమర్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి  కార్యక్రమానికి లెదర్ పార్క్ అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ప్రారంభానికి నోచుకోని మలుపు తొల్ల పరిశ్రమ కేంద్రంగా శనివారం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక దళితొద్ధారకుడు, దార్శనికుడు, సంఘ సంస్కర్త మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. విద్యార్థి దశ నుండే సామాజిక అంశాల పై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తిని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాలు కేంద్ర మంత్రిగా ప్రజా ప్రతినిధిగా విశిష్ట సేవలు అందించిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సంగి సంతోష్, ఉప్పులేటి నరేష్, తుంగపిండి రాజేష్ కుమార్, నోముల దుర్గప్రసాద్, సోమారపు సామెల్, సుద్దాల జనార్ధన్, దరిపెల్లి కనకయ్య, కొలుగూరి పృథ్వీరాజ్, మహిళలు బత్తుల సరిత, బొడ్డు వినోద, దరిపెల్లి స్వరూపరాణి, దాసరి సమత, కాంపెల్లి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కాలింగ యుద్ధం అశోక్ చక్రవర్తిని మార్చింది





**వాంకిడి, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి కలంగా యుద్ధం సామ్రాట్ అశోక చక్రవర్తిని మార్చి ప్రపంచానికి శాంతి మార్గం చూపిన అశోక్ చక్రవర్తిని చూపించింది. ఆసిఫాబాద్ జిల్లా భారతీయ బౌద్ద మహాసభ అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ ,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ లు అన్నారు. శనివారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో  గల జేత్వాన్ బుద్ధ బీహార్ ప్రాంగణంలో నిర్వహించిన చక్రవర్తి అశోక్ చక్రవర్తి 2330 వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అశోక సామ్రాట్ యుగంలో, సామాజిక ప్రక్రియ బలోపేతం చేయబడింది.ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు,రోడ్లు వేయించి రెండు వైపులా చెట్లు నటించిచాడని,. 84 వేల విహారాలల్లో షీలా శాసనాలు చెక్కించారని వ్రాయబడిందని,అతని పాలనలో, మనుషులకు,కాకుండా జంతువులకు కూడా ఆస్పత్రులను నిర్మించి, సేవలు అందించారని,మందుల దుకాణాన్ని 24 గంటలు తెరిచి ఉంచాలని నిర్ణయించారని,తన రాజ్యాన్ని అశోక చక్రవర్తి ఈ ప్రపంచంలోని అన్ని మూలలకు విస్తరింప చేసి పరిపాలించారని పర్గొన్నారు.ఈ కార్యక్రమంలో, అంబేద్కర్ యువజన సంఘ%శీ% ప్రధాన కార్యదర్శి ,దుర్గ%శీ% సునీల్, మండల భరతియ బౌద్ద మహాసభ అధ్యక్షుడు జైరామ్ ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం సెక్రటరీ ప్రతాప్, సభ్యుడు ఉప్రే రోషన్ , ఉప్రే విజయ్ దుర్గ%శీ%, మనోజ్ ,దుర్గ%శీ%, ప్రశాంత్, జాడే వెఒకట్,విఠల్ చునార్కర్, శ్యామ్ రావు లాహుజీ దుర్గా, రమేష్ దొంగ్డే,శ్యామ్ రావు దొండుజి దుర్గం,పాండు, నాగ్సేన్,తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికునికి నివాళులు అర్పించిన కొంకుల రాజేష్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్  ఏఐటీయూసీ బెల్లంపల్లి నియోజకవర్గం కార్యదర్శి కొంకుల రాజేష్ భవన నిర్మాణ కార్మికుని అంత్యక్రియల్లో పాల్గొని వారికి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు నిర్మాణ పనుల్లో గోడకులి  మీద పడి చనిపోవడం జరిగింది సదురు కార్మికునికి లేబర్ కార్డు మరియు యూనియన్ కార్డు కూడా లేకపోవడం వల్ల ప్రభుత్వం నుండి రావలసిన లబ్ధి ఆర్థిక సహాయం అందదు, అందుచేత ఇకపై భవన నిర్మాణ రంగానికి చెందిన ఏ కార్మికుడైన లేబర్ కార్డు లేకుండా నిర్మాణ పనులకు వెళ్లరాదని మరియు లేబర్ కార్డు లేని మేస్త్రీలను మరియు కూలీలను పనిలోకి తీసుకున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామని మరియు కార్డు లేని వారంతా లేబర్ కార్డు కి అప్లై చేసుకోవాలని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆవునూరి రాజు, అధ్యక్షులు రామగిరి వెంకన్న, ఉపాధ్యక్షులు లింగంపల్లి లింగన్న, ముఖ్య సలహాదారు కాంపెల్లి నారాయణ, నాయకులు దేవునూరి కిషన్, స లిగంటి సారన్న, కలగూర శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పై హర్షం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద ముస్లింల మేలుకొరకు తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పట్టణ అధ్యక్షురాలు దార కల్యాణి ఆధ్వర్యంలో  కాంట ఏరియా అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రియతమ ప్రదాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియ జేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే ఆమురాజుల శ్రీదేవి  రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లు పార్లమెంట్ రాజ్యసభలో ఆమోదం పొందడం గొప్ప విషయం అని తద్వారా నిరుపేద ముస్లింలకు లాభం చేకూరుతుందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగానే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.వక్ఫ్ బోర్డ్ వద్ద సుమారుగా 9 లక్షల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయని అవన్నీ కొంతమంది కబంధ హస్తముల కింద ఉన్నాయని అన్నారు. పేద ముస్లింలకు లబ్ధి చేకూర్చడమే ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ బిల్లును కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని వారు పేద ముస్లింలను మోసం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి,అసంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ ,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోడి రమేష్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు బోల్లెడ్ల కేశవరెడ్డి , ఉప్పుల మోహన్ , యువ నాయకుడు కునిరాజుల అరవింద్ మహిళా మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల బీసీ మోర్చ జిల్లా ఆకుల శంకర్ పట్టణ కార్యదర్శి సల్లం సుమలత , ఎర్రోజు శ్రీనివాస్ ,పుల్లరి రాము, తోటపల్లి ఓం సాయి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర కమిషన్‌లను ఏర్పాటు చేయండి

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్

**కాగజ్ నగర్ రూరల్: ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్, లోకయుక్త కమిషన్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని కోరారు.రాష్ట్ర సమాచార కమిషన్ పదవి కాలం ఫిబ్రవరి 2023 లో ముగిసిందని, రెండు సంవత్సరాలు అవుతుందని, అప్పటి నుండి సమాచార కమిషన్ ఏర్పాటు చేయక పోవడంతో సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది దరఖాస్తులు(అప్పీల్ లు, ఫిర్యాదులు) పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. సమాచార కమిషన్ లేకపోవడంతో ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పిలేట్ అధికారులు సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు కోరే సమాచారం సకాలంలో అందకపోవడం వల్లన చట్టం పైన ప్రజలకు విశ్వాసం పోయే అవకాశం ఉందని అన్నారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా, పారదర్శకంగా అమలు కావడం కొరకు గతంలో రాష్ట్ర హైకోర్ట్ సూచించిన విధంగా రాష్ట్ర సమాచార కమిషన్ త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమిషన్ లేకపోవడంతో డ్రైవర్ లేని బస్సుల ఉందని అన్నారు. ఇప్పటికైనా త్వరగా రాష్ట్ర సమాచార కమిషన్ ను ఏర్పాటు చేసి సమాచార హక్కు చట్టం బలోపేతం గా అమల కొరకు కృషి చేయాలని, రాష్ట్ర ప్రజలకు సహ చట్టంపై నమ్మకం కలిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్, జిల్లా ముఖ్య సలహాదారులు ఆర్ కృష్ణ, సిర్పూర్ డివిజన్ అధ్యక్షులు నాగేష్, కాగజ్నగర్ మండల కార్యదర్శి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలను త్వరగా నిర్వహించాలి రావుల శంకర్

**(ప్రజా జ్యోతి ) జన్నారం ఏప్రిల్ 5** స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ కోరారు. శనివారం జన్నారంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గ్రామాలలో సర్పంచులు, వార్డు సభ్యులు లేకపోవడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలు కూడా ముగిశాయని, మేలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.



# సన్నబియ్యం పథకం పేదలకు వరం

## ఆత్రం సుగుణక్క

**జైనూర్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని మార్లవై గ్రామంలో సన్నబియ్యం పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.శనివారం జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలోని రేషన్ షాపులో లబ్ధిదారులకు ఆమె సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉండేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని పనిని తెలంగాణ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కుడిమేత విశ్వనాత్, మండల అధ్యక్షుడు ముఖిద్, మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలి



## ఆత్రం సుగుణక్క

**జైనుర్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రంలో నీ మార్లవాయి గ్రామంలో రాజ్యాంగ రక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పిలుపునిచ్చారు.శనివారం జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖిద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ కుడిమెత విశ్వనాత్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..బీజేపీ పదేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్యమనేదే లేకుండా నియంతలా పాలిస్తోందని మండిపడ్డారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు అహంకారపూరితమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి తీరుతో పాటు రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న కుట్రలను ప్రజలకు ఈ యాత్ర ద్వారా తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు.అంతేకాక రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేష్, చిల్లే లక్ష్మన్, పెందోర్ ప్రకాష్, మెస్రం అంబాజీ రావ్, మండడి లింగు,రాథోడ్ రమేష్, హైమద్ ఖాన్, ఓసిమ్,హైదర్, అస్లాం,మహేష్,కోటేష్, సునీల్,సిద్దు,భరత్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.